


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,31 మే 2025

8 పేజీలు


## జూన్ 8వ తేదీన సీనియర్ సిటిజన్స్‌తో

# యోగాంధ్ర



- జూన్ 12 నుంచి 20 వరకు పాఠశాలల్లో తప్పనిసరిగా యోగ

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:**యోగా సాధన ఒక అలవాటుగా మారాలి,యోగఫలితాలు ప్రజలందరికీ దక్కాలి అనే ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరాలంటే ప్రజలందరూ యోగాంధ్రలో భాగం కావాలని దీని కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిజిల్లాకలెక్టర్లతోయోగాంధ్ర, పీఎం సూర్యఘర్,పర్సెప్షన్ సర్వేపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి ఎస్.చిన్నరాముడు ఇతరఅధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్‌పి.ప్రశాంతి మాట్లాడుతూ,ప్రతి గ్రామం/వార్డు ప్రచారంలో పాల్గొనేలా చూడటం ద్వారా ప్రతిమండలం, వార్డు మరియు గ్రామంలో పౌర నమోదు లక్ష్యాన్ని సాధించాలన్నారు. శిక్షకుల శిక్షణలు నాణ్యతతో మరియు ప్రోటోకాల్‌ల ప్రకారం నిర్వహించాలన్నారు. ఇందుకు వ్యక్తిగతంగా శిక్షణలను పర్యవేక్షణ చెయ్యడం తప్పనిసరి అన్నారు..


- తరువాయి 2లో..


# జీవితంలో భాగంగా యోగ

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్:**ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగాను రోజువారి దైనందిన జీవితంలో ఒక భాగంగా అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ 26 జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించి, 11వ అంత ర్జాతీయ దినోత్సవవేడుకలనిర్వహణ, ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకంఅమలు తీరు, ప్రజా సంతృప్తి స్థాయిలపురోగతి, అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం నిర్వహణ అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ యోగా ద్వారా ఒత్తిడి దూరమై మానసిక, శారీరక దృఢత్వం పెరుగు తుందన్నారు ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరూ ఒత్తిడితో కూడిన జీవనం గడుపుతున్నారని, యోగా ద్వారా మానసిక, శారీరక దృఢత్వం కలుగు తుందని, యోగా ను ప్రతీ ఒక్కరు వారి జీవనశైలిలో భాగంగా చేసుకునేలా ఈ నెలవారికార్యక్రమాలలో చైతన్యాన్ని తీసుకురావాల న్నారు. జూన్,21వతేదీన ప్రపంచ యోగ దినోత్సవాన్ని మన రాష్ట్రంలో భారత ప్రధాని మోడీ నిర్వ హించడం మనకు ఎంతో గర్వకారణ మన్నారు. జిల్లాలో యోగా ట్రైనర్లను గుర్తించామని,వారితో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలోని ప్రజలతో యోగాభ్యాసన చేయించడంతోపాటు, యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు యోగాంధ్ర కార్య క్రమం ద్వారా జిల్లాలోని పర్యాటక దేవాలయ ప్రాంగణ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో యోగాభ్యాసన చేస్తూ ప్రతిరోజు


- తరువాయి 2లో..


## ముఖ్యమంత్రి పర్యటనకు

# విస్తృత ఏర్పాట్లు



జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో క్షేత్రస్థాయి పరిశీలన ..

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమలాపురం,మేజర్‌న్యూస్:** ఈనెల 31న శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముమ్మిడివరం నియోజక వర్గంలో పర్యటనకు సంబంధించి పటిష్టమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం మంత్రి సుభాష్ ఏలూరు రేంజ్ ఐజిఅశోక్‌కుమార్,అదనపు ఎస్పీ ప్రసాద్,ఇతరజిల్లా అధికారులు, ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్లసుబ్బరాజు,ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ముఖ్య మంత్రి పర్యటనల కన్వీనర్ పెందుర్తి వెంకటేష్, పోలీస్ పోలీసు అధికారులతో కూడిన బృందం


- తరువాయి 2లో..






## ఏజెన్సీలో ‘ఆక్రమణలు’

# తొలగింపు ప్రారంభం

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏఎస్‌ఆర్ జిల్లా పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ఆక్రమణ స్థలాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత పనులుశుక్రవారం ప్రారంభమైంది. రంపచోడవరం,మారేడుమిల్లి మండల కేంద్రాలలో మెయిన్ రోడ్లకు ఇరువైపులా ఉన్నఅక్రమ కట్టడాలను ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తొలగించడం జరుగుతుందని అధికారులుముందుగానే ప్రకటించారు. రంపచోడవరం, మారేడుమిల్లి మండల కేంద్రాల్లో శుక్రవారం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగింపు పనులు ప్రారంభించవలసి ఉండగా మారేడుమిల్లిలో మాత్రమే కూల్చివేత పనులు ప్రారంభించారు. రంపచోడవరంలో మెయిన్‌రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో ఆక్రమణలు తొలగింపు పనులు శనివారం ప్రారంభిస్తున్నట్లు రంపచోడవరం తహశీల్దార్ పి.రామకృష్ణ తెలిపారు. శనివారం రంపచోడవరంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని సంబంధిత అధికారులు తెలిపారు. రంపచోడవరం,మారేడుమిల్లి మండల కేంద్రాల్లో రోడ్డుకు ఇరువైపులా అక్రమ కట్టడాలు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తొలగించడానికి ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టారు. అయితే రోడ్డు ప్రక్కన పూర్వ కాలం నుండి


- తరువాయి 2లో..


## పార్టీ శ్రేణుల ఐఖ్యతకు మహానాడు సూపర్ సక్సెస్

# నిదర్శనం

- ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఐఖ్యతకు నిదర్శనం గత మూడు రోజుల పాటు కడపలో జరిగిన మహానాడు సూపర్ సక్సెస్ ఉదాహరణ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.
ఈసందర్భంగాసత్యానందరావు మాట్లాడుతూ కార్యకర్తల సమస్యల పట్ల,సంక్షేమంపట్ల పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ పూర్తి నిబద్ధతతో ఉన్నారని తెలిపారు. మహానాడు


- తరువాయి 2లో..

# జూన్ 8వ తేదీన సీనియర్ సిటిజన్స్‌తో యోగాంధ్ర

**మొదటిపేజి తరువాయి**

ప్రాధాన్యతా ప్రాతి పదికన పూర్తి చేయడానికి మాస్టర్ ట్రైనర్స్ ట్రైనర్లకు మ్యాపింగ్ చేయాలన్నారు. శిక్షకుల శిక్షణ జూన్ 2 వరకు పొడిగించడం జరిగిందని, అందుకు అనుగుణంగా మాస్టర్ ట్రైనర్స్ గుర్తించి, వారిని పౌరులకు మ్యాపింగ్ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు..మాస్టర్ ట్రైనర్లు మరియు ట్రైనర్ల లాగిన్లు ఇవ్వడం జరిగిందని, శిక్షణా తరగతులు హాజరైన శిక్షకులనీ హాజరునుగుర్తించి,ధృవీకరణను నిర్ధారించాల్సి ఉంటుంద న్నారు.జూన్ 3 నుండి పౌరులకు శిక్షణ కార్యక్రమం కోసం షెడ్యూల్ రూపొందించడం జరిగిందనీ, పౌరులకు శిక్షణ ఇవ్వడానికి ప్రతి గ్రామం/వార్డుకు సూక్ష్మకార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల న్నారు. గుర్తించబడిన అన్ని వేదికలలో – పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ప్రొజెక్టర్ మరియు ఇతర లాజిస్టికల్ ఏర్పాట్లు చేయండం ద్వారా యోగాంధ్ర కార్యక్రమం ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లడం సాధ్యం అవుతుందని తెలిపారు. జూన్ 8 వ తేదీన సీనియర్ సిటిజన్స్ తో జిల్లా, డివిజన్, మండల కేంద్రం లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం పై ఇప్పటి నుంచి కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. యోగా పోటీలలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయడం పట్ల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కోరారు. జూన్ 12 నుంచి 20 వరకు పాఠశాలల్లో తప్పనిసరిగా యోగా కార్యక్రమాలు చేపట్టడం పై దృష్టి సారించాలని ఆదేశించారు

**పీఎం సూర్య ఘర్ కి విస్తృత ప్రచారం కల్పించండి**

సహజ వనరుల సంరక్షణ విషయంలో భాగంగా ప్రతి సొంత ఇళ్లు కలిగిన లబ్దిదారులు పీఎం సూర్య ఘర్ పథకం సద్వినియోగం చేసుకొని విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. వివిధ వర్గాల వారికి ప్రభుత్వం అందచేస్తున్న సబ్సిడీ పొందే అవకాశం పై ప్రజలకి అవగాహన కల్పించాలని సూచించారు. పీఎం సూర్య ఘర్ పథకం లో నమోదు కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి, మెప్మా ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, గ్రూప్ హౌసెస్, అపార్ట్మెంట్ లలో కూడా పీఎం సూర్య ఘర్ పథకం వర్తింపు కు చెందిన మార్గదర్శకాలు ఉన్నాయని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.

**పౌర సేవలు అందించే క్రమంలో జవాబుదారీతనం ఉండాలి**

రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న వివిధ పౌర సేవలు, అర్జీల పరిష్కార విధానంలో ఐవిఆర్ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు జిల్లాల నుంచి తెలుసుకోవడం జరుగుతోందనీ కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. ప్రజలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నవాటిపై దృష్టి పెట్టాల్సిన అవకాశం ఉందన్నారు.

# ఆదర్శ మహారాణి అహల్యా బాయి హొల్కర్





**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి నివాళులు**

**ఏలూరు,మేజర్‌న్యూస్** : పాలనా నైపుణ్యం, సేనా నాయకత్వంతోపాటు సనాతన ధర్మ వెలుగులను దేశమంతటా వ్యాపింపజేసిన ఆదర్శ మహారాణి అహల్యా బాయి హొల్కర్ అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరిఅన్నారు.ఏలూరులోపవిత్రమూర్తి అహల్యబాయ్ హొల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం టొబాకో మర్చంట్స్ కళ్యాణ మండపం లోని జూపల్లి సత్యనారాయణ హాలులో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి,ఆర్టీసీ జోనల్ చైర్మన్,ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తోపాటు పలువురునాయకులు, కార్యకర్తలు,సంఘం ప్రముఖులు హాజరైఅహల్యబాయ్ హొల్కర్ సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గారపాటి చౌదరి మాట్లాడుతూ అహల్య భాయ్ జీవితం నుండివిలువలు,సాహసం, దూరదృష్టి, న్యాయభద్ధమైన పరిపాలన, సామాజిక సంస్కరణలు స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు. మహ్మదీయుల కాలంలో కూల్చిన కాశీ,సోమనాథ్, ద్వారక, మధుర, రామేశ్వరం వంటి అనేక దేవాలయాలను ఆమె పునరుద్ధరించారని, నరేంద్ర మోదీ ప్రభుత్వం అహల్య భాయ్ హొల్కర్ స్ఫూర్తితోనే నారీ శక్తి వందన్ పేరుతో మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టాన్ని చేశారన్నారు. సుమారు 30 సంవత్సరాల పాలనలో అహల్య బాయ్ రాజ్యాంలో ఎప్పుడూ కరువు కాటకాలు సంభవించలేదన్నారు.ఆమె పాలనలో ఇండోర్ ఒకసుసంపన్నమైనవ్యాపారసైనిక కేంద్రంగా రూపుదిద్దారన్నారు

# జీవితంలో భాగంగా యోగ

**మొదటిపేజి తరువాయి**

ఆచరించేలా చూడాలన్నారు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో యోగాంధ్ర పోటీలను నిర్వహించాలన్నారు.జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిం చాలన్నారు. ఈపోటీల్లో పాల్గొనేందుకు స్థానిక సచివాలయాల్లో సంప్రదించి సంబంధితయోగా పోటీల్లో పాల్గొనాలని. యోగాయాప్‌లో ప్రతీ ఒక్కరిని నమోదు చేయాలనిజిల్లాలో యోగాంధ్ర కార్యక్రమం లో 8లక్షల రిజిస్ట్రేషన్లు లక్ష్యం నిర్దేశించారని తెలిపారు.యోగద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ యోగా భ్యాసం చేసే విధంగా పూర్తిగా చైతన్యాన్ని సమాజంలో తీసుకుని రావాలన్నారు. నమోదైన వారు మూడు రోజులపాటు యోగ అభ్యాసన చేస్తేసర్టిఫికెట్ ఇవ్వడం జరుగు తుందన్నారు.అధికారులు యోగాంధ్ర కార్యక్రమాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టి దిగ్విజయంగా నిర్వహిం చాలని సూచించారు. శిక్షణ సమయం మరో రెండు రోజులు పొడిగిం చడం జరిగిందన్నారు. సిటిజన్ నమోదులో పురోగతి సాధిస్తూ లక్ష్యాలను చేరుకోవా లన్నారు. మాస్టర్ ట్రైనీలు, ట్రైనీలు నమోదైన పౌరులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ జీవితాంతం ఆచరించే విధంగా చైతన్యాన్ని తీసుకురావాలన్నారు శిక్షణ కార్యక్రమాలు ఐదు రోజుల పాటు నిరంత రాయంగా కొనసాగాల న్నారు హెల్ది వెల్ది హ్యాపీ సమాజ స్థాపన దిశగా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. సామాజిక ప్రసార మాధ్యమాల ద్వారా ప్రతి ఈవెంట్ ను విస్తృత ప్రచారం గావించ డంతోపాటు రాష్ట్రస్థాయి కి రెండు నిమిషాలు నిడివి గల వీడియో క్లిప్పింగులు ప్రెస్ నోట్ లు పంపించాలన్నారు. రాష్ట్ర జనాభా లో 40 శాతం మందిని లక్ష్యంగా నిర్దేశించ డం జరిగిందని ఆమె రకు జిల్లాలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసేందుకు నాణ్యతతో కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ మండల నియోజ కవర్గస్థాయిలో పాఠశాలలు గుర్తించిన వేదిక లలో యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు ప్రధానమంత్రి సూర్య ఘర్ సమీక్షిస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవ ర్గంలో 10 వేలు కనెక్షన్లు ఇచ్చేటట్లు లక్ష్యంగా నిర్దేశించారన్నారు. ఆ మేరకు ట్రాన్స్కో అధికా రులు బ్యాంకర్ల సమ న్వయంతోరాయితీలతో ప్రోత్సహిస్తూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు రెండు కిలో వాట్ల వరకు ఉచితంగా సౌర విద్యుత్ యూనిట్లను స్థాపించాలని, బీసీ వినియోగదారులకు కేంద్రం ఇచ్చే రాయితీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.20 వేలు అదనంగా రాయితీని ఇస్తుందన్నారు. ప్రజా సంతృప్తి స్థాయిలపై సమీక్షిస్తూ ఎన్టీఆర్ వైద్య సేవ విద్యుత్ సరఫరా ఇసుక సరఫరా దేవాల యాలు దర్శనాలు మున్సిపల్ సర్వీసులు వంటి అంశాలలో సంతృప్తి స్థాయిలు పెంచాలని ఆయన ఆదేశించారు. జూన్ 5వ తేదీ పర్యావరణ దినో త్సవాన్ని పురస్క రించుకొని హరితాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రప్రభుత్వం నిర్వహించను న్నదని ఆదిశగా గ్రీనరీని పెంపొం దించేందుకు వీలుగా ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌టి.నిశాంతి,ఎస్సీట్రాన్స్కోఎస్.రాజబాబు డిఎస్‌డిఓపిఎస్ సురేష్ కుమార్, ఎస్‌డిసి ,పి కృష్ణమూర్తి డిఐపిఆర్ఓ కెలక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు

# విస్తృత ఏర్పాట్లు

**మొదటిపేజి తరువాయి**

హెలిపాడ్,ప్రజావేదిక,చెరువు పూడికతీత పనులు, పార్టీ క్యాడర్ సమావేశ ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రిసుభాష్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై విధులు,బాధ్యతలు కేటాయించినఅధికారులకుపలు జాగ్రత్తలు తీసుకుని, అప్రమత్తంగా ఉండాలని పలుసూచనలు జారీ చేశారు. పటిష్టమైన ఏర్పాట్ల నడుమ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను ప్రజావేదిక, బంగారు కుటుంబాల దత్తత, సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ ఇతర కార్యక్రమాలు విజయవంతంగా చేయాలని సూచించారు. మంత్రి సుభాష్ వెంటపలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, రెవిన్యూ, సర్వశిక్ష అభియాన్, ఏపీ ట్రాన్స్కో, పంచా యతీరాజ్,ఆర్ డబ్ల్యు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో 'ఆక్రమణలు' తొలగింపు ప్రారంభం

**మొదటిపేజి తరువాయి**

చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు అక్రమణల తొలగింపులో కొంత సడలింపు ఇవ్వాలని స్థానిక వ్యాపారస్తులు కొంతమంది ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అయితే అక్రమణల తొలగింపులో ఎటువంటి మినహాయింపు ఉండవని, అయితే వ్యాపారులు స్వచ్ఛందంగా తొలగించుకోవడానికి రెండు రోజులు సమయం మాత్రం ఇస్తామని హామీ ఇచ్చారు. ఆప్రకారం స్థానిక వ్యాపారస్తులు వారి షెడ్లు, పాకలు స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. దీంతో రంపచోడవరంలో ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడింది. అయితే మారేడుమిల్లిలో మాత్రం మిషన్లు తో ఆక్రమణలు తొలగింపు అధికారులు ప్రారంభించారు. అదేవిధంగా 1/70 చట్టానికి అనుగుణంగా అక్రమ కట్టడాలు తొలగించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అక్రమ కట్టడాల తొలగించేందుకు ఒక్కొక్క మండలానికి పది చొప్పున జెసిపిలు ఏర్పాటుచేసారు. టీంలు ద్వారా అక్రమ కట్టడాలు తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. రోడ్డుకి ఇరువైపులా ప్రభుత్వ స్థలములలో అక్రమ కట్టడాలు ఉంటే తొలగిస్తామని అధికారులు ప్రకటించినా అది ఎంత వరకు కార్యరూపం దాల్చుతుందో వేచిచూడాలి. అక్రమ కట్టడాలకు సంబంధించిన షాపులకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అక్రమణలు, అక్రమ కట్టడాలు వల్ల ఈ ప్రాంత గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని గిరిజన నాయకులు కొందరు జిల్లా కలెక్టర్ కు తరచూ ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో ఏ ఎస్ ఆర్ జిల్లా పరిధిలోని గిరిజన మండలాల్లో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగింపు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ఇరువైపులా అక్రమ కట్టడాలు తొలగింపులో ఎవరైనా గిరిజనులు ఉంటే అటువంటి వారిని గుర్తించి ఒక ప్రాంతంలో స్థలము ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. రంపచోడవరం మండల కేంద్రంలో 340 మందికి, మారేడుమిల్లి మండల కేంద్రంలో 218 మందికి అక్రమ కట్టడాలకు సంబంధించిన నోటీసులు అందజేయడం జరిగింది. అక్రమ కట్టడాల తొలగించేందుకు రెవెన్యూ అధికారులు మార్కింగ్ ఇచ్చారు. రంపచోడవరం, మారేడుమిల్లి మండల కేంద్రాలలో రోడ్డుకి ఇరువైపులా అక్రమ కట్టడాలను ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తొలగించేందుకు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసారు. ఆక్రమణలు తొలగింపులో ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అటువంటివారిపై చట్టపరంగా చర్యలు తీస్నుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# పార్టీ శ్రేణుల ఐఖ్యతకు మహానాడు సూపర్ సక్సెస్

**మొదటిపేజి తరువాయి**

వేదికగా ఇదే విషయాన్ని చంద్రబాబు వెల్లడించారని చెప్పారు. కార్యకర్తల సమస్యలకు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కారం కోసం కృషి చేయడానికి ఎల్లప్పుడూసిద్ధమేననిఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. అలాగే కడపలో జరిగిన మహానాడునుజయప్రదం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సత్యానందరావు ధన్యవాదాలు తెలియజేశారు.

### వెన్నుపోటు దినం కాదు..

# ప్రాయశ్చిత్తదినం జరుపుకోండి




– ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం,మేజర్‌న్యూస్** : ఐదేళ్ల విధ్వంసం గుర్తుగా జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీ ప్రాయశ్చిత్త దినం జరుపుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఎద్దేవా చేశారు. ప్రజలు 151 సీట్లు ఇస్తే వారికి వెన్నుపోటు పొడిచింది జగన్మోహన్ రెడ్డిఅన్నారు. మద్యం కుంభకోణంలో దర్యాప్తు వేగం అందుకుంటున్న కొద్దీమాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలవర పడుతున్నట్లున్నారు.ఈ వ్యవహారంలో సిట్ అధికారులు నేరంతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న వారిని అరెస్టు చేస్తుండటంతో జగన్ ఉలిక్కిపడుతున్నారన్నారు. లిక్కర్ కుంభకోణం, జెత్వానీ కేసుతోపాటు ఇతర కేసుల్లో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అరెస్ట్ కావడం, అధికారులు జైలుకు వెళ్ళాల్సి రావడం గత ప్రభుత్వ నిర్వాకం కాదా అని విమర్శించారు. అవినీతి సామ్రాట్ జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అక్రమ సొమ్ము రాష్ట్రంలో ఏరులై పారిందన్నారు. తన ఏలుబడిలో ఏం జరిగిందో జనానికి గుర్తులేదన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారంటూ విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా దోచుకొని ఇప్పుడు చంద్రబాబే కుంభకోణాలకు పాల్పడ్డారని చెబుతుండటం ఆయన విపరీత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. జూన్ 4వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాలు వైసీపీ ని 11 సీట్లకే పరిమితం చేశాయి. ఫలితాలు వెల్లడైన రోజును ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారని జగన్ భావించడం ఆయన విపరీత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. వైసీపీ నిర్వహించాల్సింది వెన్నుపోటు దినాలు కాదు. ప్రాయశ్చిత్త దినాలు అంటూ చురకలంటించారు. మహానాడు విజయవంతం కావడం చూసి వైసిపి నేతలు ఓర్వలేకపోతున్నారని, విధ్వంసాలు, దహనాలు తప్ప వారికి వేరే ఆలోచనలు ఉండవు అంటూ ఘాటుగా విమర్శించారు. లోకేష్ మాకు భవిష్యత్తు నాయకుడు ..ఆయన ఎదుగుదలను చూసి తట్టుకోలేని వైసిపి నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అవినీతిపరులు అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది అన్నారు.

## సత్యదేవా నిత్యాన్నదానానికి వితరణ



**అన్నవరం,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి బెంగళూరుకు చెందిన నడింపల్లి ఎస్.వి.ఎస్.రాజు, నాగదేవి రూ.1,00,116లు విరాళం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావుకి అందజేశారు. దాతలను దేవస్థాన అధికారులు అభినందించారు.

## బయటకు వస్తున్న కాటాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : జూన్ 1 నుండి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయనున్న నిత్యవసరవస్తువులు సక్రమంగా అందించేందుకు ఆయా గ్రామాల డీలర్లు సమాయత్తమవుతున్నారు. ఇందులో భాగంగా తమ కాటాలను సంబంధిత తూనికల కొలతల అధికారి వి.మోహన్ వద్ద ప్రవేశపెట్టి శుక్రవారం సీల్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికలు కొలతల శాఖ అధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు తూకాలు కొలతలలో తేడాలు లేకుండా నిత్యవసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైనా మోసాలు జరిగితే చర్యలు తప్పవు అన్నారు. మండలంలోని 17 గ్రామాలలో ఈ మేరకు రెవెన్యూ అధికారులు డీలర్లను సమయత్వం చేస్తున్నారు.

# శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం

**అన్నవరం,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు, వ్రత పురోహితులు అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, వ్రత పురోహితులు, ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆత్రేయపురంలో చురుగ్గా అభివృద్ధి పనులు

– మండల టిడిపి అధ్యక్షులు వెంకటరాజు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : ఆత్రేయపురంలో ఇటీవల మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు వివిధ ప్రాంతాలలో పర్యటించి సమస్యలను గుర్తించారు. వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పలుచోట్ల డ్రైన్ నిర్మాణాలు, రాంపుల నిర్మాణాలు చేపట్టారు. పల్లంగా ఉన్న డ్రైన్లను ఎత్తు పెంచి ఇబ్బందులు లేకుండా చేశారు.అలాగే పలుచోట్ల పూడికలు తీయడం,కచ్చా డ్రైన్లను తవ్వడం వంటి పనులు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తగు చర్యలు చేపట్టామన్నారు. త్వరలో పలు రహదారులు, డ్రైన్లను నిర్మించనున్నట్లు చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# యోగాంధ్రలో భాగంగా అన్నవరం దేవస్థానంలో యోగా శిక్షణ




**అన్నవరం, మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో యోగాంధ్రలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ వారు ఏర్పాటు చేసిన యోగా శిక్షణలో దేవస్థాన అధికారులకు పాల్గొన్నారు. ప్రాచీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతిగా యోగాను ప్రతీ ఒక్కరూ సాధన చెయ్యాలి అనే భావనతో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం మన దేశ ప్రధాని నరేంద్ర మోడీతో ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లలో భాగమే యోగా ఆంధ్ర కార్యక్రమం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మారుమూల గ్రామాలు నుండి పట్టణాల్లో ఉన్న ప్రజలు అంతా కూడ ఈ నెల రోజులు పాటు యోగా శిక్షణ తీసుకోవాలని ఆదేశించారు. దానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ అధికారులకు తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఉన్న అధికారులచే యోగా శిక్షణ కార్యక్రమం తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు, దేవస్థానం అధికారులచే స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అయిన వీరేస్ సాధన చేయించి ఆసనాల ద్వారా వచ్చే ప్రయోజనాలను తెలిపారు. ఈఓ వీర్ల సుబ్బారావు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా మానసిక, శారీరక ఒత్తిడిలను అదుపులో ఉంచవచ్చు అని, యోగాసాధనఅందరూతప్పనిసరిగా నిత్యజీవితంలో కొనసాగించడం వల్లఆరోగ్యలాభాలు ఎన్నో ఉంటాయి అని తెలియజేశారు.

# మహిళాభివృద్ధి ధ్యేయం



**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్** : మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ అధికారిణి కె.విజయకుమారి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సిహెచ్.ఎస్.కే.దుర్గాదేవి ఆధ్వర్యంలో జిల్లా బాలాల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి కిషోరీ వికాసము వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమంసెషన్ 9యూ.కొత్తపల్లి మండలం లోని కొండేవరం గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్థిక అంశాల నిర్వహణ మరియు పొదుపు అనే అంశాల మీద కిషోరి బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిర పడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఎంత సంపాదించాము అన్నది కాకుండా ఎంత ఖర్చు పెడుతున్నాము, ఎంత పొదుపు చేస్తున్నాము, ఎంత ఖర్చు నియంత్రిస్తున్నాము అనే అంశాలపై ప్రణాళిక ఉన్నట్లయితే సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశంఉంటుందని తెలిపారు.

ఈ కిషోరీ వికాసం కార్యక్రమం ద్వారా బాలికల జీవన విధానంలో ప్రభావితం చూపుతుందని తెలుపుతూ బాలల చట్టాలపై కూడా అవగాహన కల్పించారు. 18సంవత్సరాలువయసుపూర్తకుండ అమ్మాయికి 21 సంవత్సరాలు పూర్తవుకున్న అబ్బాయికి వివాహం చేసినట్లయితే బాల్య వివాహంగా పరిగణించి వారిపై బాల్య వివాహ నిషేధిత చట్టం 2006 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదే విధంగా మంచి స్పర్శ, చెడు స్పర్శలపై అవగాహన కల్పించి పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే లేదా బాల్య వివాహం జరుగుతుందని ఎవరికైనా సమాచారం తెలిసినా 1098కి లేదా 112కి కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని, అలాగే సైబర్ నేరాలపై 1930కి సమాచారం ఇవ్వగలరని తెలియజేశారు. సూపర్వైజర్ సారమ్మ మాట్లాడుతూ పౌష్టిక ఆహారం, పోషక విలువలు, రక్తహీనత అంశాలనువివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది.

# దేవాలయాల పునర్ నిర్మాణాల నిమిత్తం ఆర్థిక సహాయం

## - 2,16,116 రూపాయలిచ్చిన భోగాల శ్రీనివాస్ రెడ్డి



**ఎటపాక,మేజర్‌న్యూస్** :అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామివారి జీవ శిలా ధ్వజస్తంభ మరియు బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామ దేవతల యంత్ర ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమాల నిమిత్తం భోగాల శ్రీనివాస్ రెడ్డి 2,16,116 రూపాయలను ఆర్థిక సహాయంగా, పురుషోత్తపట్నం ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారికి శుక్రవారం అందించడం జరిగింది. సొంత ఊరి మీద ఉన్న మమకారంతోఊరికి ఏదో ఒకటి చేయాలని అనుకుంటున్న సమయంలో, దేవాలయాల పునర్నిర్మాణాల నిమిత్తం ఈ ఆర్థిక సహాయం చేయడం తనకు చాలా సంతోషాన్నిచ్చింది అని ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి నిర్వహణ కమిటీ వారు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి,కుందురురామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, మోర్తాల రామిరెడ్డి, రాయపాటి రాధాకృష్ణ, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పుట్టి శ్రీనివాసరావు, సారెడ్డి ఏడుకొండలు రెడ్డి, విజ్జగిరి రాంబాబు, సారెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోనసీమలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన



అమలాపురం,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోనసీమ జిల్లాలో నేడు పర్యటించనున్నారు. ముమ్మిడివరం మండలం గున్నేపల్లి గ్రామం, కాట్రేనికోన మండలం చెయ్యరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 11:00 గంటలకు తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఉండవల్లి గ్రామంలోని నివాస హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 11:45 గంటలకు ముమ్మిడివరం మండలం, సీహెచ్.గున్నేపల్లి గ్రామం, సత్తెమ్మ తల్లి దేవాలయ సమీపంలోని హెలిపాడ్‌కు చేరుకుంటారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి – 12 గంటల వరకు ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశంలో జరుగుతుంది. 12 గంటలకు సీహెచ్.గున్నేపల్లి నుండి కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామం రోడ్డుమార్గంలో చేరుకుంటారు. మధ్యాహ్నం 12గంటల నుండి 1 గంట వరుకు పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. అనంతరం ట్యాంక్ పరిశీలన, ఎన్టీఆర్ బరోసా పింఛన్ల పంపిణీ, డోర్ స్టెప్ ద్వారా ఉపాధి హామీ కార్మికులతో సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు చెయ్యేరు గ్రామం నుండి ప్రజా వేదిక చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశం జరుగుతుంది. సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు కేడర్ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం హెలిపాడ్ చేరుకొని హెలికాప్టర్ ద్వారా తాడేపల్లి చేరుకుంటారు.

# సామాన్యుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

## - ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : సామాన్యుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. 73 వినతులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న జస్టిస్ రాజీవ్‌రాయ్



**అన్నవరం,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం బీహార్ రాష్ట్రం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజీవ్ రాయ్ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

## గుండాల సచివాలయం ముందు 2వ రోజు రిలే దీక్ష



**ఎటపాక,మేజర్‌న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీలో రోడ్ల అధ్వాన స్థితిలో ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారిన ఈ గ్రామ పంచాయతిలో రహదారుల పరిస్థితి మారడం లేదు. ఈ గ్రామ పంచాయతిలో రహదారుల నిర్మాణం చెప్పడం కొరకు, 2వ రోజు “రిలే నిరాహార దీక్ష” శుక్రవారం ప్రారంభమైంది. ఈ “రిలే నిరాహారదీక్ష” ను గుండాల సర్పంచి గుండి సీతాలక్ష్మి, ఉప సర్పంచ్ తోట శశికుమార్ మరియు సిపిఎం నాయకులు ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ “రిలే నిరాహార దీక్ష” అనంతరం సమస్య పరిష్కారం కాకపోతే మా పోరాటాలు తీవ్రతరం చేస్తామని, ప్రజలంతా ఈ పోరాటాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. నిధులు ఉన్నాయని, రోడ్లు వేస్తామని చెబుతూ, కాలయాపన చేస్తూ వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి., పార్టీ మండల కమిటీ సభ్యులు ఇరపా అజయ్, ఐ.పద్మ, జి.హరి, ఇరపా సత్యం,శాఖ కార్యదర్శి తోట శ్రీను, డివైఎఫ్ఐ నాయకులు ఎన్.సుధాకర్, పసుపులేటి ప్రవీణ్, సీసం అర్జున్, బండారు స్టాలిన్, తోట వెంకటరమణ, గంటా కొండమ్మ, తోట రమణ, రఘు, ప్రసాద్, నాని, రాసాల నరసింహారావు, కల్పన, రెడ్డిమల్ల సావిత్రమ్మ, ముక్కా శిరీష తదితరులు పాల్గొన్నారు.

# 19వ జిల్లా పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక సమావేశం




రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్: కలెక్టరేట్‌లో 19వ జిల్లా పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక కమిటి సమావేశం.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతులు ప్రొత్సహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వులు.75 ను అనుసరించి జిల్లాలో ఉన్న 92,980 విద్యుత్ కనెక్షన్ లను. సర్వేచేసి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, ఎంటర్ ప్రైజెస్ వివరాలనుసేకరించే కార్యక్రమం. జరుగుచున్నదన్నారు. వాటిలో ఇప్పటి వరకు 92336. ఎంటర్ ప్రైజెస్ వివరాలను సచివాలయ ఉద్యోగులు నమోదు చేసినారన్నారు.మనజిల్లాలో రూ.2150 కోట్ల పెట్టుబడితో 3300 మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేయబోయే భారీ పరిశ్రమలఏర్పాటు ప్రగతి ని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో క్లస్టర్ అభివృద్ధి పథకం అనుసరించి, ఏర్పాటు చేయబోయే క్లస్టర్ల ఏర్పాటు ప్రగతి ని విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.గత సమావేశ కాలం నుండి నేటి వరకు సింగల్ డెస్క్ పోర్టల్ నందు వివిధ శాఖల నుండి అనుమతుల కోసం సమర్పించిన 219 దరఖాస్తుల స్థితిని ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల అభివృద్ధి పాలసీ అనుసరించి 37 పరిశ్రమల కు చెందిన రూ. 67,65,637/- వివిధ రాయితీ దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేసినారు.ఈసమావేశానికి వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు పరిశ్రమల ప్రోత్సాహక అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవాణిధర్ రామన్ ఈ సమావేశంలో చర్చించవలసిన అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. తొలుత 18 వ సమావేశపు అంశాలపై తీసుకున్న చర్యలపై సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్. చిన్న రాముడు, డిఆర్ఓ, టి సీతా రామమూర్తి, ఆర్డీవోలు, ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా పరిశ్రమల అధికారి, వణి ధర్ రామన్ , డిటిఓ,ఆర్.సురేష్, జెడి మత్స్య శాఖ టి.నిర్మలా కుమారి , జిల్లా ఎక్స్పోర్ట్ ప్రమో షన్ కమిటీ మెంబర్ ఎన్ వెంక ట్రావు, ఎంఎస్ఎంబి అడ్వై జర్, ఏపీ సెరమిక్ అసో సియేషన్ ప్రెసిడెంట్, ఏ జార్జ్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుంచి 500 కృసెక్కుల నీటిని విడుదల



**కాకినాడ,మేజర్‌న్యూస్:** కాకినాడ జిల్లాలో ఖరీఫ్ 2025 పంటకు విత్తనాలు వేసుకొనేందుకు గోదావరి ఈస్ట్రన్ డెల్టాకు కాకినాడ కెనాల్ , సామర్లకోట కెనాల్ , బ్యాంక్ కెనాల్ కు జూన్ 1 వ తేదీ నుండి రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు.ఈస్ట్రన్ డెల్టాలో రైతులు త్వరిత గతిన విత్తనాలు వేసుకునేందుకు జూన్ 1తేదీ నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పురుషోత్తం పట్నం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి జూలై మొదటి వారంలోనూ, ఏలేరు రిజర్వాయర్ నుండి జూలై మొదటి వారంలోనూ , పంపా రిజర్వాయర్ నుండి ఆగస్టు మొదటి వారంలోనూ నీటిని విడుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. నీటి విడుదల సమయాలను బట్టి రైతులు ఖరీఫ్ 2025 పంటను సాగు చేసుకునేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి సూచించారు.

# జిజిహేచ్ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు శుభారంభం**

కాకినాడ,మేజర్‌న్యూస్: ప్రభుత్వ సర్వజనసామాన్య ఆసుపత్రి ప్రాంగణంలో కొనసాగుతున్న జిజిహేచ్ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులఆరోగ్యానికి మరింత భద్రత కల్పించేందుకు సూపరింటేండెంట్ చొరవ తో ముఖ్యమైన అడుగు పడింది. శుక్రవారం సుమారు 250 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వోవాటర్‌ప్లాంట్‌నుఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌ను ప్రముఖ ఫార్మాస్యూటికల్ సంస్థ దివిస్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌజన్యంగా అందించడం విశేషం. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ, "వైద్య సేవల పరంగా శుభ్రత, నీటి నాణ్యత అనేది అత్యంత కీలకమైన అంశమని, నర్సింగ్ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. దీనికి దివిస్ ల్యాబ్ సహకారం మరింత అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో దివిస్‌కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్‌హెడ్ ఆర్.సుధాకర్, సూపర్వైజర్ బాలకృష్ణ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మరియు డిప్యూటీ కలెక్టర్ ఎన్. శ్రీధర్ సంయుక్త సారథ్యంలో ఈనీటి శుద్ధి కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం నర్సింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ముఖ్యమైనది ౦ శుద్ధి చేయబడిన తాగునీటి కొరత. విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, వారిలో నర్సింగ్ విధులపై నిబద్ధత పెంచేందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం ప్రభుత్వ ఆసుపత్రిబాధ్యతని సూపరింటేండెంట్‌తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి అభివృద్ధిలో దాతల ఔదార్యం ఎంతగా అవసరమో మరోసారి బుజువు చేసిందని తెలిపారు. ప్రభుత్వ వనరులు మాత్రమే కాకుండా, సమాజం నుంచి వచ్చే మద్దతుతోనే సమగ్ర వైద్య సేవలు వేగవంతంగా అందుతాయని పలువురు ఆసుపత్రి యంత్రంగం, సిబ్బంది అభిప్రాయపడ్డారు.ఇలాంటి ఉదాత్త సేవా దృక్పథంతో మరో మెట్టుకెక్కిన జిజిహేచ్ నర్సింగ్ కాలేజీ, భవిష్యత్ నర్సులు ఆరోగ్యంగా, భద్రతగా విద్యనభ్యసించే పునాది వేసిందని న్సర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్. ఆశాదేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి. ఎస్. ఆర్. ఎమ్. వో డాక్టర్ వి. వర ప్రసాద్, నర్సింగ్ కాలేజ్ ఫ్యాకల్టీ గంగా భవాని, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో దేశ సమైఖ్యత ర్యాలీ




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** దేశ సమైఖ్యత వర్ధిల్లాలని ఉగ్రవాదం, మతౌన్మాదం నశించాలని సిపిఎం పెద్దాపురం మండల కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం దేశ సమైఖ్యత ర్యాలీ నిర్వహించారు. సినిమా సెంటర్‌లో ఉన్న బొమ్మన బసవరాజు విగ్రహానికి సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు, చల్లా విశ్వనాథంలు పూలమాలలు వేసి ర్యాలీ ప్రారంభించారు. సినిమా సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి గుడి మీదుగా, ఆంజనేయస్వామి గుడి దగ్గర ఉన్న గాంధీ విగ్రహం వరకు ఈ ర్యాలీ జరిగింది. చింతల సత్యనారాయణ, సత్తిబాబులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతికుమార్, సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగు, డి.సత్యనారాయణ, కృష్ణ, యాసలపు రమేష్, గరగపాటి పెంటయ్య, నరసింహమూర్తి, అప్పన్న, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 6263 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..

**-రూ.కోటి 58 లక్షల 32 వేల 500 మంజూరు**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలో 6263 మందికిరూ కోటి 58 లక్షల 32 వేల 500 మంజూరు అయినట్లు ఎంపీడీవో యాదగిరేశ్వరరావు తెలిపారు. జూన్ 1 ఆదివారం కావడంతో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు మే 31న సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అంద చేయడం జరుగుతుందనిఎంపీడీవో తెలిపారు.

## కో-ఆపరేటీవ్ బ్యాంకులతో సామాన్యులకు మేలు

**-విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ ఇన్చార్జి నామన కామరాజు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కో-ఆపరేటీవ్ సొసైటీ బ్యాంకుల ద్వారా సామాన్య మధ్య తరగతులకు మేలు కలుగుతుందని విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇన్చార్జ్ డైరక్టర్ నామన కామరాజు అన్నారు. శుక్రవారం పిఠాపురంలోని కేవికేటీ కళ్యాణ మండపంలో బ్యాంక్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంకు డైరక్టర్లు డాక్టర్ కృష్ణమోహన్ రావు, జె.వి. సత్యనారాయణ మూర్తి, బ్రాంచి మేనేజర్ గంధం రవి కుమార్ లు సమావేశంలో పాల్గొని బ్యాంకింగ్ రంగం, ప్రభుత్వ విధానాలు, సవాళ్లపై చర్చించారు. ఈసందర్భంగా ఇటీవల పెహల్గామ్ పై ఉగ్రవాదుల దాడులు, పాకిస్థాన్ తో భారత్ యుద్ధం, ట్రంప్ ఆంక్షలు వంటివి బ్యాంకింగ్ రంగాన్ని ఏలా ప్రభావితం చేసాయో, వాటిని బ్యాంకులు ఏలా తట్టుకుని మనుగడ సాధిస్తాయనే దానిపై బ్యాంకింగ్ రంగ నిపుణులు చర్చించారు. ప్రస్తుతం విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ విస్తరణ, విధి విధానాలు, బ్యాంకింగ్ రంగలో వస్తున్న సవాళ్లను ఎదుర్కొనే తీరుపై వివరించారు. ఈ బ్యాంక్ ద్వారా సామాన్యులకు అందుతున్న సేవలను పలువురు సభలో తెలిపారు. తక్కువ వడ్డీ విధానం, ఎక్కువ రుణ సదుపాయంతోపాటు, సులభ వాయిదాలలో చెల్లింపులు, రైతులకు మేలు చేకూర్చే పద్ధతులను విశాఖ బ్యాంకు డైరక్టర్లు వివరించారు. అనంతరం బ్యాంకులో 10 సంవత్సరాలకు పైగా ఖాతాలు నిర్వహిస్తున్న సీనియర్ ఖాతాదారులను ఘనంగా సత్కరించారు. సమావేశంలో బ్యాంకు సిబ్బంది, పెద్ద ఎత్తున ఖాతాదారులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) ఎన్ ఎస్ ఎస్ విద్యార్థి జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైనట్లు ఆదిత్యడిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు తెలిపారు. యువతలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించడానికి, విద్యార్థులు ఇతర ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ విభాగంలో ఉన్న జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత శిబిరాలను నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జూన్ నెల 6 నుండి 12 వరకు గుజరాత్, అహ్మదాబాద్‌లో గల " గుజరాత్ విద్యాపీఠ్ "లో 7 రోజుల పాటు జాతీయ సమైక్యతా శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈశిబిరంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ నుండి ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. భాష, సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరిచిన ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆకుల సాయి పవన్ ఈ శిబిరానికి ఎంపికయ్యాడు.

ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ శిబిరంలో రిసోర్స్ పర్సన్స్ చెప్పిన అంశాలను శ్రద్ధగా విని ఆకలింపు చేసుకోవాలని అన్నారు. ఈ విధమైన కార్యక్రమాల వలన భావ వినిమయం తోపాటు, జాతీయ భావాలను పెంపొందించుకోవచ్చునని, శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యాన్ని గ్రహించి తద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మాట్లాడుతూ తమ విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక చేసిన నన్నయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన విద్యార్థిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జి ఎన్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు మరియు అధ్యాపకులు అభినందించారు.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## సుమారు 1500 మందితో యోగాసనాలు



అన్నవరం మేజర్‌న్యూస్: యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. శుక్రవారం యోగాంధ్ర 2025లో భాగంగా, జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశమైన అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలోని ఈవో కార్యాలయ ఆవరణలో యోగాభ్యాసం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీన మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. వచ్చే నెల 20 వ తేదీ వరకు యోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. కేంద్ర ప్రభుత్వ%శీ% అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవాల్లో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతోనిర్వహిస్తోందన్నారు. రోజూ ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల వరకు నిర్వహించిన ఈ శిక్షణలో సుమారు 1500 మంది వరకు పాల్గొని సాధన చేశారు. పిఠాపురం బిఎంఆర్ స్కూల్ విద్యార్థినులు యోగ ఆసనాలు వేసి పలువురు ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి,వెంకటలక్ష్మీ , పాడా పిడి , జిల్లా టూరిజం అధికారి చైత్ర వర్షిణి , డ్వామా ఎపిడి వసంత మాధవి ,డ్వామా ఏపీడి జగదాంబ, అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు, అసిస్టెంట్ టూరిజం అధికారి త్రిమూర్తులు,మండల అధికారులు,పర్యాటక అధికారులు,యోగ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ వేతన బకాయిలు తక్షణం విడుదల చేయాలి



-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సింహాచలం డిమాండ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఉపాధిహామీ వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. సింహాచలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఠాపురం మండలం ఎస్ కె పాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించారు. ఉపాధి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10 వారాలుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నా ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేదని, ఉపాధి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉపాధి బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కోపం వచ్చి నప్పుడల్లా ఉపాధి పథకాన్ని ఎత్తి వేస్తామని అంటున్నారని, గ్రామాల్లో ఉన్న పెత్తందారులు కూడ అదేమాట అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలో ఈ పథకం రద్దు అవ్వకుండా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ పథకాన్ని కాపాడు కుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందని, ఉపాధి కార్మికులకు పనిదినాలు 200 రోజులు పెంచాలని, కూలి రేట్లు రూ. 600 పెంచాలని, ఫే స్లిప్ లు ఇవ్వాలని, కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ రూ. 5 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికిట్లు, టెంట్లు, గునపం, పార లాంటి పని ముట్లు అందించాలని డిమాండ్ చేసారు.

# పుంత రోడ్డు అభివృద్ధి చేయాలి



ఆలమూరు,మేజర్‌న్యూస్ : మండలంలోని గుమ్మిలేరు గ్రామ శివారుణ ఉన్న జైన్ దేవాలయం నుండి తాడి నాని పశువులపాక వరకు ఉన్న పుంత రోడ్డును తాత్కాలిక మరమ్మత్తులు చేయించి, అభివృద్ధి చేయాలని ఆ గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు కోరారు. శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు పాల్గొని ఎమ్మెల్యే బండారుకు వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాల సమయంలో పుంత రోడ్డు అధ్వానంగా తయారవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిధులు మంజూరు చేసి తాతకాలికంగా గ్రావెల్ రోడ్డు నిర్మించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కాకినాడలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రజా దర్బార్



కాకినాడ,మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు, కాకినాడలోని వారి కార్యాలయంలో కాకినాడ జిల్లా టీడీపీ నాయకులు 7వ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ7వ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని ), ఆఫీస్ ఇంచార్జ్ మేక లక్ష్మణమూర్తి,అవసరాల హరి, చింతపల్లి అర్జున్,DRUCC మెంబర్ ముత్యాల అనిల్ కుమార్, బార్ కౌన్సల్ జాయింట్ సెక్రటరీ బండి నరేంద్ర, యాళ్ల చక్రవర్తి, అడ్వకేట్ దుర్గాప్రసాద్, సీరియల కొండబాబు,కాకినాడ టీడీపీ నాయకులు, కార్యకర్తలుక్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాలలోనే రేషన్ పంపిణీ

- వృద్దులు, దివ్యాంగులకు ఇళ్ళ వద్దే పంపిణీ
- తహశీల్దార్ వెంకటలక్ష్మీ



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : జూన్ 1 నుండి చౌకధరల దుకాణాల లోనే బియ్యం, పంచదార, రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని,తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ప్రతీ నెల 1వ తేది నుంచి 15వ తేది వరకు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ డీలర్లు రేషన్ షాపుల వద్ద రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని ఆమె తెలిపారు. 65ఏళ్ళు పైబడిన వృద్దులు, దివ్యాంగులకు ఇళ్ళ వద్దకే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. పెద్దాపురం మండలం, పట్టణంలో 54 రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు కార్డుదారులకు రేషన్ డిపోల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు.

# చొప్పెల్ల గ్రామదేవత ఆలయ పునఃనిర్మాణం



-రూ.కోటి 25 లక్షల అంచనా వ్యయం

-రేపు విగ్రహ ప్రతిష్ట, జాతర మహోత్సవం

ఆలమూరు, మేజర్ న్యూస్ : ఇటుకల తయారీ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామదేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణం జరిగింది. శతాబ్దాల నాటి ఆలయం శిధిలావస్థకు చేరడంతో నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు సంకల్పించారు.రూ. కోటి 25 లక్షల అంచనా వ్యయంతో ఈ ఆలయాన్ని రూపొందించారు. సుమారు కోటి రూపాయలు వరకు ఇప్పటికి ఖర్చు పెట్టారు. ఎత్తైన ప్రాంతంలో అద్భుతమైన ఆలయాన్ని తీర్చిదిద్దారు. కపిలేశ్వర మండలం అంగర గ్రామానికి చెందిన శిల్పి పెద్దింశెట్టి వీరబాబు బృందం నెలలు తరబడి ఎన్నో అద్భుత కళాఖండాలతో తీర్చిదిద్దారు. ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా ఈ ఆలయ నిర్మాణంలో శిల్పి తన కళా నైపుణ్యాన్ని అణువణువు ప్రదర్శించారు.ఎన్నో కళాఖండాలు అబ్బురపరుస్తున్నాయి. గ్రామ ప్రధాన కూడలిలో ఉండేఈఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. సాధారణంగా గ్రామ దేవత ఆలయాలు గ్రామ శివారులో కనిపిస్తుంటాయి.అయితే గ్రామ విస్తరించినందు వల్లో ఏమో కానీ ఇప్పుడు గ్రామ ప్రధాన జంక్షన్ లో ద్వేదీపమానంగా ఈ ఆలయం భక్తులకు దర్శనమిస్తుంది. అనతి కాలంలోనే చొప్పెల్ల గ్రామం ఆధునికత సంతరించుకుంది. తాటాకు, పెంకుటిల్లు మాయమవుతూ అధునాతన భవంతులు వెలుస్తున్నాయి. అలాగే విశాలమైన రోడ్లు ఏర్పడ్డాయి. అందుకు దీటుగా ఈ ఆలయాన్ని భక్తుల ఆర్థిక సహకారంతో అద్భుతంగా నిర్మించిఆ గ్రామ దేవత కృపకు పాత్రులయ్యారని చెప్పవచ్చు.

**-రేపు విగ్రహప్రతిష్ఠ... జాతర..**

ఈనెల 31న ఆలయ పునఃప్రారంభం సందర్భంగా గ్రామం అంతా విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దారు.ఆ గ్రామంలో వేదమంత్రాలు మారుమ్రోగుతున్నాయి. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కోసం సువర్ణ, యంత్ర, బింబ, సింహవాహన, పోతురాజు, బలిపీఠం, శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు శనివారంతో ముగుస్తాయి.ఇందు కోసం శైవాగమ రాజహంస, రత్న బిరుదాంకితులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి కాశీ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ కాళ్ళకూరి రవితేజ శర్మ బ్రహ్మత్వంలో ఇతర శైవాగమ పండితులచే ఈవిగ్రహ ప్రతిష్ట మహోత్సవాల కోసం విశిష్ట పూజాదికాలు జరిపిస్తున్నట్లు వారు తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అనంతరం అదే రోజు భారీ అన్న సమారాధన నిర్వహిస్తారు. అలాగే ఆరోజు రాత్రి రంగరంగ వైభవంగా జాతర నిర్వహణకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఆలయ ఉత్సవ కమిటీ వారు తెలుపారు.ఇదిలాఉండగా ఈఆలయ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు సందర్భంగా ఆగ్రామానికి చెందిన ఇరవై మంది భక్తులు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మాలలు ధరించి దీక్షతోఈ వేడుకలు చేపడుతుండటం విశేషం.

# మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేద్దాం

**పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలి**

**https://www.yogandhra.ap.in ద్వారా**

**పేర్లు నమోదు చేసుకునే అవకాశం ..**

**శుక్రవారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో**

**యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణ..**

**గిన్నిస్ రికార్డు గ్రహీత వి.సాత్విక అద్భుత యోగ ప్రదర్శన**

**శనివారం పోలీస్, మాజీ సైనికులు,రక్షణ శాఖ ఉద్యోగుల**

**ఆధ్వర్యంలో యోగాంధ్ర - జెసి చిన్న రాముడు**




**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్:**యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా నగరంలోని గ్రాండ్ ట్రంక్ రోడ్ లో జరుగుతున్న యోగ సాధన కార్యక్రమం వరుసగా ఐదవ రోజు అయిన శుక్రవారం కూడా కొనసాగింది. “వైద్యాధికారులు, వైద్యులు”(మెడికల్ ఆఫీసర్స్ & డాక్టర్స్) అనే ఇతివృత్తంతో వైద్య,ఆరోగ్యశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఓఎన్జిసి కమ్యూనికేషన్స్ అధికారి అయిన డాక్టర్ పి. రామచంద్ర యోగ సాధన చేయించారు. యోగ ప్రోటోకాల్ ను అనుసరిస్తూ 45 నిమిషాల పాటు సూక్ష్మ వ్యాయామం, త్రికోణాసనం, భద్రాసనం, భుజంగాసనం మొదలైన ఆసనాలు వేయించారు. గిన్నిస్ రికార్డు గ్రహీత, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ విద్యార్థిని అయిన వి. సాత్విక అబ్బురపరిచే రీతిలో యోగాసనాలను వేశారు.అనంతరం ధ్యానం చేయించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంయుక్త కలెక్టర్ జి .చిన్న రాముడు మాట్లాడుతూ..అంతర్జాతీయ యోగా దినోత్సవం అయిన జూన్ 21వ తేదీ వరకు ఈయోగాంధ్ర కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు. జూన్ 21న నగరంలో ఎక్కువమంది యోగాంధ్రకార్యక్రమంలోపాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తనంతుగా,తన - తన కుటుంబ సభ్యుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా సాధనలో పాల్గొనాలని https://www.yogandhra.ap.in పేర్లు నమోదు చేసుకోవాలి కోరారు.జిల్లా రెవెన్యూ అధికారి సీతారామమూర్తి మాట్లాడుతూ.. ఏడు లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో నమోదు కావాలన్నది జిల్లాకు ఇచ్చిన లక్ష్యమని, దీనిని చేరుకోవడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, అందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.జూన్1వతేదీన పర్యటక ప్రాంతమైన సరస్వతి ఘాట్లో ప్రత్యేక యోగాకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ డా కె. వెంకటేశ్వరరావు, జిల్లా ఆయుష్ అధికారి డా కె. రమేష్ , యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి పి. కాజియా, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా టూరిజమ్ అధికారి ఎమ్.వెంకటాచలం,డిపిఆర్వో వై.బాలకృష్ణ,ఇతరశాఖల అధికారులు సిబ్బంది,వైద్యశాఖ సిబ్బంది,వైద్యవిద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రయోజనార్థం రీవెరిఫికేషన్ రీకౌంటింగ్కు మరో అవకాశం కల్పించాలి

**-పిఎంసి చైర్మన్ శ్రీనివాస్**



**రాజవొమ్మంగి, మేజర్న్యూస్** : విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి ప్రయోజనార్థం రీ వెరిఫికేషన్ రీ కౌంటింగ్ నిర్వహించాలని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల పిఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శు క్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల విడుదలైన టెన్త్ ఇంటర్ రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాల్లో కొంత మంది విద్యార్థులకు ఎక్కువ మార్కులు రావడం జరిగిందని ఉత్తీర్ణత పొందని విద్యార్థులు ఉత్తీర్ణత అవ్వటం జరిగిందని ఈ మేరకు విద్యార్థులు ప్రయోజనార్దం టెన్త్ ఇంటర్ విద్యార్థులకు రీకౌంటింగ్ రీ వెరిఫికేషన్ కొరకు మరో అవకాశం ప్రభుత్వ కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు పాపాని బద్రి,ఆలీ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## కాలువలకు జూన్ 1న సాగునీరు విడుదల



**ఆత్రేయపురం,మేజర్న్యూస్** : కాలువలకు జూన్ 1న సాగునీరు విడుదల చేస్తారని ఇరిగేషన్ ఎఇ అద్దంకి సాయిరాం తెలిపారు. ఏప్రిల్ నెలలో కాలువలకు సాగునీరు విడుదల నిలుపుదల చేశారు.ఖరీఫ్ సాగులో భాగంగా రైతాంగం నారుమడులువేసుకునేందుదుకు రైతులు ఇబ్బందులు పడకుండా సాగునీటి ఎద్దడి తలెత్తకుండా సెంట్రల్ డెల్టా ధవలేశ్వరం విజ్జేశ్వరం కాలువలకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ తెలిపారు.

## ధర్మ ప్రచార పరిషత్ ప్రతినిధి ప్రవచనాలు ఆకట్టుకున్నాయి



**కాకినాడ రూరల్,మే30, మేజర్న్యూస్:** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ స్థానిక సత్కళావాహిని సంగీత సంస్థ నందు ఇవి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా రాధామనోహరదాన్ భగవద్గీత ఉపన్యాసకులు, అభయ్ హిందూ సేన వ్యవస్థాపకుడు సనాతన ధర్మం ఆధ్యాత్మిక అభ్యున్నతికి ధర్మో రక్షితి రక్షితః ధర్మప్రచారపరిషద్ ప్రచారక ప్రతినిధి ప్రవచనములు ఎంతగానో భక్తులు మంత్రముక్తులైనారు. సత్కళావాహిని వ్యవస్థాపకులు కార్యవర్గ సభ్యులు కార్యదర్శితదితరులుఅందరూ పాల్గొన్నారు. రాధామనోహరదాస్ మాట్లాడుతూ శారీరిక ఆరోగ్యానికి మానసిక ఉన్నతికి ఏకాదశి వ్రతం పాటించండి, ధర్మాన్ని రక్షించండిఅది మిమ్మల్ని కాపాడుతుంది. భగవద్గీత ,గో రక్షణ, తిలకధారణ, సనాతన ధర్మం పాటిద్దాం, భగవద్గీత చదవండి రాత మార్చుకోండి, హిందువులారా సనాతన ధర్మములో అతి ముఖ్య గ్రంథములు 4 వేదాలు వేదాంత సూత్రాలు భగవద్గీత రామాయణం చైతన్య చరితామృతం 108 ఉపనిషత్తులు అష్టాదశ పురాణాలు ఉప పురాణాలు బ్రహ్మ సంహిత శ్రీమద్ భాగవతం స్మృతులు మహాభారతం దర్శనములు ఇవేకాక వేలాది లక్షలాది మహాత్ములు జీవిత చరిత్రలు మన జీవితంలో మంచి మానవునిగా ఎలా జీవించాలో నేర్పించుట కొరకై మన వేద ఋషులు ప్రపంచానికి వెలుగు చూపుట కొరకై ఇచ్చిన మహా గ్రంధాలు ఇందులో ఒకటైన చదివి పాటించి జీవితాన్ని సార్థకం చేసుకోండి ఈ ధర్మం మనది మన అందరిదీ దీనిని కాపాడుటూ మన బాధ్యత తెలుసుకున్నది కొంతైనా ఆచరిద్దాం పాటిందాం.రాబోయే తరానికి అందిద్దాం భగవద్గీత భాగవతం పఠిస్తే ఆరోగ్యపరంగా ఆర్థికపరంగా ఆధ్యాత్మికపరంగా అన్ని విధాలా మంచిది అని ఆయన అన్నారు.